# సిల్వర్ కింగ్



MVS
PUBLICATIONS

మధుబాబు

# సిల్వర్ కింగ్

(ఎ షాడో ఎడ్వెంచర్)

రచన

మధుబాబు

Kinige

© Author
© Madhu Baabu
This digital book is published by -
కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# సిల్వర్ కింగ్

"హేండ్సప్...... డోన్ట్ మూవ్......" కరుకుగా వినిపించిందొక స్వరం.

డోర్ హేండిల్ మీద చెయ్యి అలాగే వుంచి, కదలకుండా నిలబడి పోయాడు షాడో.

"కమాన్.... కమ్ హియర్." మరొకసారి ఆజ్ఞాపించిందా కంఠం.

చేతులు గాలిలోకి ఎత్తి మెల్లిగా వెనుదిరిగాడు షాడో. ఎదురుగా వున్న రూం తలుపు ఓరగా తెరిచి వుంది. తలుపు సందులో నుంచి బయటికి కనబడుతున్నది.44 కాలిబర్ రివాల్వర్ బారెల్. దాని కమర్చబడి వున్న సైలెన్సర్ కారిడార్‌లో వెలుగుతున్న నియోన్ లైటు కాంతిపడి మిల మిల మెరుస్తున్నది.

"హల్లో! వాట్ కెన్నైడూ ఫర్ యూ?" చిరునవ్వుతో ప్రశ్నించాడు షాడో.

రివాల్వర్ బారెల్ కొంచెం కదిలింది. "పిచ్చివేషాలు వెయ్యకుండా లోపలకు రా....." మరొక ఆర్డర్ వినవచ్చింది.

కనుచివరల నుండి కారిడార్ నొకసారి చూసి ముందుకు కదిలాడు షాడో. రాత్రి రెండు గంటల సమయమవటం వల్ల ఎవ్వరూ బయట తిరగటం లేదు. తనకు పట్టిన గతిని చూసేవారు గాని గమనించేవారు గాని ఎవ్వరూ లేరని గ్రహించి, ఆ ఆగంతకుడు చెప్పినట్లు తలుపు తోసుకుని లోపలకు అడుగు పెట్టాడు. గోడ వారగా, రివాల్వర్ రెడీగా పట్టుకొని నిలబడ్డాడు ఆ వ్యక్తి. షాడో లోపలికి ప్రవేశించగానే తలుపు వేసి లాక్ చేశాడు. రివాల్వర్ మాత్రం షాడో

మెడకు చల్లగా తగుల్తూనే వుంది. షాడో జేబులన్నీ వెతికాడా వ్యక్తి. ఏమీ దొరక్క పోవటంతో, ముందుకు వచ్చి ఎదురుగా నిలబడ్డాడు.

మీడియం హైట్, మచ్చలు పడ్డ ముఖం, గడ్డం మీదికి వాలుతున్న మీసాలు, కరుకుతనం వుట్టి పడుతున్న పిల్లికళ్ళు, చాలా అంద వికారంగా కనిపిస్తున్నాడతను.

కిటికీలన్నీ మూసి వేయబడి వున్నాయి. కర్టెన్లు గూడా పూర్తిగా కవర్ చెయ్యబడి వున్నాయి.

"వుక్క పోస్తోంది కిటికీలు తెరవరాదూ?" ప్రశ్నిస్తూ నెమ్మదిగా కుర్చీలో కూర్చున్నాడు షాడో. ఆ వ్యక్తి అనుమానంగా చూశాడు. చేతిలో రివాల్వరు కొంచెం ముందుకు కదిలింది. అదేమీ గమనించనట్లు సర్దుకు కూర్చున్నాడు షాడో.

"నీ కోసం మూడు రోజుల నుంచి చూస్తున్నాను. తెలుసా?" బెడ్ మీద కూర్చుంటూ అన్నాడా వ్యక్తి.

"అయామ్ రియల్లీ సారీ.... నా కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిసి వుంటే ఇంకా కొంచెం ముందుగానే రావటానికి ప్రయత్నించేవాణ్ణి. సేల్స్ రిప్రజంటేటివ్స్ బ్రతుకులు ఎలా వుంటాయో మీకు తెలుసు గదా? మంచి బేరం ఒకటి తగిలింది. అందువల్ల కాస్త ఆలస్యమయింది....."

"సేల్స్ రిప్రజంటేటివా?"

"అన్నట్లు నా పేరు మీకు తెలియదనుకుంటాను? అయామ్ ప్రకాష్.... ఫ్రం..... ఇండియన్ ఎక్స్‌పోర్ట్స్......."

"షటప్." అసహనంగా అరిచాడా వ్యక్తి. "నువ్వెవరో, నీ పేరు, వూరు అన్నీ నాకు తెలుసు. ఈ రోజే సింగపూర్ నుంచి వచ్చావని కూడా నాకు తెలుసు. "

"మైగాడ్ నా వివరాలన్నీ తెలుసా?" ఆశ్చర్యపోయాడు షాడో.

"యస్, నీ వివరాలన్నీ తెలుసు మిస్టర్ షా_ప్రకాష్. ఎన్ని సంవత్సరాలనుంచి మాకు పక్కలో బల్లెం లాగా వుంటున్నావో తెలుసు. మర్యాదగా మాట్లాడటం మంచిది..... మీ ఏజెన్సీ తరుపున ఇక్కడికి వచ్చావ్. ఔనా?"

"ఏజెన్సీ? నేను ఏజెన్సీలో పనిచేయటం లేదు. మాది ఇంపోర్ట్ అండ్ –" కళ్ళెర్ర చేసి ఒక్క గంతులో లేచి నిలబడ్డాడు ఆ వ్యక్తి. పళ్ళు బిగించి రివాల్వర్ షాడో గడ్డం కింద ఆనించాడు.

"ఈ కబుర్లు నా దగ్గిర సాగవ్ మిస్టర్ షాడో. ఇక ముసుగులో గుద్దులాట అనవసరం. ఈ గదిలో నుంచి నువ్వు ప్రాణాలతో బయటికి పోవటం, పోక పోవటం నీ చేతుల్లోనే వుంది. ఆలోచించుకో. "

"ఆలోచించటాని కేముంది? వెళ్ళమంటే ఇప్పుడే వెళ్ళిపోతాను." అంటూ లేచాడు షాడో. ఫట్ మంటూ రివాల్వర్ మడమతో గడ్డం మీద కొట్టాడతను. ఆ దెబ్బకు మళ్ళీ కుర్చీలోనే కూలబడ్డాడు షాడో. ఎలక్ట్రిక్ షాక్ తగిలినట్లు గడ్డం మొద్దుబారిపోయింది. కళ్ళు పచ్చపడ్డాయి.

"నా సంగతి తెల్సిందిగా? నీ వేషాలు నా దగ్గిర సాగవ్. మర్యాదగా నేనడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పు నీ ప్రాణాలు దక్కుతాయి. లేకపోతే– " అంటూ ట్రిగ్గర్ మీద వేలు బిగించాడు.

అన్నంత పనీ చేసేటట్లే వున్నాడనిపించి తన ధోరణి మార్చాడు షాడో.

"ఏమిటా ప్రశ్నలు?" ప్రశ్నించాడు గడ్డం రుద్దుకుంటూ.

"సిల్వర్ కింగ్ ఎక్కడ వుంది?"

"అదేమిటి? సిల్వర్ కింగ్ అంటే......"

"ఇండియా తయారు చేసిన మోడ్రన్ సబ్ మెరీన్. నెల రోజుల క్రితం హిందూ మహాసముద్రంలో ట్రయల్స్ కోసం పంపబడింది.... అది ఎక్కడ వుంది?"

అర్థం కానట్లు చూశాడు. "మీ వుద్దేశ్యం సిల్వర్ కింగ్ అనే సబ్ మెరీన్ ఎక్కడ వుందో నాకు తెలుసుననా?" అని ప్రశ్నించాడు వింతగా చూస్తూ.

"సర్టెన్లీ. హిందూ మహాసముద్రంలో ఎక్కడో చెడిపోయి, నిలబడి వుందది. దాని కోసమే నువ్వు ఇక్కడికి వచ్చావ్. నువ్వు డిల్లీలో బయలు దేరిన దగ్గిర నుంచి నిన్ను ఫాలో అవుతున్నారు మా వాళ్ళు. ఆ సంగతి నీకు తెలియదు. కనుక బ్రతకాలని ఆశ వుంటే సిల్వర్ కింగ్ జాడ చెప్పు."

షాడో ఆలోచనలు శరవేగంతో తిరుగుతున్నాయి. తన కవర్ ఫ్లాప్ అయింది. తనని అనుసరిస్తారనే అనుమానంతో జాగ్రత్తగా ఆలోచించి సేల్స్ రిప్రజంటేటివ్‌గా నటించి, సరాసరి 'దర్బీ ఐలాండ్' రాకుండా చుట్టూ తిరిగి వచ్చాడు. అయినా తనని పట్టేయగలిగారు. ఇప్పుడు ఏం చేయాలి? ఇక్కడి వారికెవరికీ తెలియకుండా ఈ ప్రమాదంలో నుంచి ఎలా బయట పడాలి?

" ఓ.కె. చెప్తాను. మీకు అన్ని వివరాలు తెలిసిన తరువాత నేను దాచి ఏం ప్రయోజనం? మరి నా సంగతేమిటి ? చెప్పిన తర్వాత......"

తనమాట నెగ్గినందుకూ, షాడో అంత తేలికగా ఒప్పుకున్నందుకూ సంతోష పడిపోయాడా వ్యక్తి. ఆ ఆనందం కళ్ళల్లో కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నది.

"సిల్వర్ కింగ్ జాడ తెలిసే దాక మా యూనిట్ రహస్య స్థావరంలో వుంచుతాము. అక్కడి నుంచి మా హెడ్ క్వార్టర్స్ తీసుకుపోతాం. నిన్ను పట్టుకొని, ఇంటర్వ్యూ చేయాలని మా వాళ్ళు చాలా కాలం నుంచి ముచ్చట పడుతున్నారు. నీకు ఎటువంటి లోటూ జరగదు. అన్ని ఏర్పాట్లూ చేయిస్తాం. మాకు తప్పులు చెప్పి దారి మళ్ళించాలని చూస్తే మాత్రం సజీవ దహనం చేయబడతావు జాగ్రత్త." బెదిరించాడు.

"ఇటీజ్ ఆల్‌రైట్! నువ్వింతగా చెప్తుంటే కాదనటం మాత్రం ఏం బాగుంటుంది?" అంటూ కాజువల్‌గా జేబులు తడుముకొని పనామా పాకెట్ బయటికి తీశాడు.

ఒక సిగిరెట్టు తీసి నోట్లో పెట్టుకున్నాడు. ఒక్క క్షణం ఆలోచించి సిగిరెట్ పాకెట్ అతని మీదికి విసిరాడు "హావ్ ఏ సిగిరెట్" అంటూ.

ఎడమ చేత్తో ఆ పాకెట్‌ని కాచ్ చేసి టేబిల్ మీద పడవేశాడతను "నాకు అలవాటు లేదు" అంటూ.

సిగిరెట్టు పెదిమల చివరకు పోనిచ్చి, కుర్చీలో వెనక్కు వాలి కూర్చున్నాడు షాడో. "మా ఆర్గనైజేషన్‌లో ఎక్కడో లీక్ వుంది. నా విషయం చాలా త్వరగా తెలిసి పోయిందే!!" ఆశ్చర్యపడ్డాడు మరొకసారి.

"కబుర్లు తర్వాత చెప్పుకుందాం. మొదట సిల్వర్ కింగ్ సంగతి చెప్పు" గుర్రుమన్నాడు ఆ వ్యక్తి.

"తప్పకుండా చెప్తాను. నోటితో చెపితే ఏం అర్థమవుతుంది? మాప్ వేసి చూపిస్తాను."

"గుడ్. అదిగో పేపర్, పెన్సిల్ టేబిల్ మీదున్నాయి"

ఆ రెండూ అందుకొని ముందు పెట్టుకున్నాడు షాడో. చేతిని మళ్ళీ జేబులోకి పోనిచ్చాడు. మధ్యలోనే అడ్డుపడ్డాతను. "ఏమిటది?" అంటూ.

"లైటర్ తీసుకుంటున్నాను." అతని మాటలు వినిపించుకోనట్లు లైటర్ బయటకు తీశాడు షాడో. రివాల్వర్ రెడీగా పట్టుకుని అనుమానంగా చూస్తున్నాడా ఆగంతకుడు. లైటర్ వెలిగించటం తప్పించి యింకేదైనా కదలిక కన్పిస్తే, పేల్చటానికి సిద్దంగా వున్నాడు. బొటనవేలితో లైటర్ని రెండుసార్లు నొక్కాడు. వెలగలేదు. మళ్ళీ నాలుగు సార్లు నొక్కేసరికి మంట వచ్చింది. సిగిరెట్లు వెలిగించుకుని పొగ వదులుతూ లైటర్ అతని మీదికి విసిరేశాడు.

"నేను సిగిరెట్లు తాగనని ఎన్నిసార్లు చెప్పాలి?" కోపంగా అంటూ దాన్ని పట్టుకుని టేబిల్ మీద పడవేశాడతను.

సరిగ్గా ఆరు సెకండ్లు లెక్క పెట్టాడు షాడో. ఆరు సెకండ్లూ గడవగానే "ఐయామ్ సారీ" అంటూ లైటర్ని అందుకోబోతున్నట్లు కుర్చీలో నుంచి లేచి ఒక్కగంతులో టేబిల్ కింద దూరిపోయాడు. అతను జరుగుతున్నది అర్థం చేసుకుని రివాల్వర్ షాడో మీదికి తిప్పే ప్రయత్నం చేసే లోగా చిన్న శబ్దంతో ఒక ప్రేలుడు సంభవించిందా గదిలో. క్షణంలో అంతా సద్దుమణిగిపోయింది. టేబిల్ లెగ్ తలిగి మంట పుడుతున్న భుజాన్ని రుద్దుకుంటూ లేచి నిలబడ్డాడు షాడో.

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=2409

* * *

Read other books of Madhu Babu @

http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20